

# బొట్టుపెట్టె

కె.కె.రఘునందన

వేకువ ఝామున భర్త దీక్షితులు గుడికి వెళ్లే సమయానికే లేచి స్నానం చేసి పావలాకాసంత కుంకుమ బొట్టు ముఖాన పెట్టుకోవడం సౌభాగ్యమ్మకు అలవాటు.

రోజూలాగే నుదుట బొట్టు పెట్టుకుందికి బొట్టుపెట్టె తెరిచింది సౌభాగ్యమ్మ.

నల్లని చెక్కపెట్టె. ఒక వైపు గొళ్లెం ఊడిపోతూ తన వయస్సు చాటుతోంది. పెట్టెలో తిలకం మరకలు, కాటుక పూతలతో చాలా అసహ్యంగా రోత కలిగిస్తోంది.

ఒక్కసారిగా తలుచుకుంటే ఎంతగానో ఆశ్చర్యం వేసింది ఆమెకు. 'తన తాతల నాటిదీ బొట్టుపెట్టె' అని దీక్షితులు చెప్పేవాడు. అందుకే క్రొత్త బొట్టు పెట్టె కొనమని భర్తను ఎన్నోసార్లు అడిగింది సౌభాగ్యమ్మ. కాని ఆమె కోరిక తీర్చలేని నిస్సహాయుడయ్యాడు దీక్షితులు.

అయినా సౌభాగ్యమ్మకు మామూలు చెక్క బొట్టుపెట్టెలు, ఇత్తడి పెట్టెలు కొనాలని లేదు. లేకపోతే ఏ నాడో తీర్చేవాడు దీక్షితులు. ఆమెకు వెండి బొట్టుపెట్టె కొనుక్కోవాలని కోరిక పుట్టింది. అది ఎన్నాళ్ల నుంచో ఆమెలో చోటు చేసుకుని క్రమక్రమంగా మనసంతా పరచుకుంది.

వెండి పెట్టె కొనుక్కోవాలన్న కోరిక పుట్టడానిక్కారణం ప్రక్కింటి కాంతమ్మ గారింట్లో ఉన్న బొట్టుపెట్టె, చూసీచూడ గానే సౌభాగ్యమ్మను ఆకట్టుకుంది.

అందంగా మిల మిలా మెరుస్తూన్నా వెండి బొట్టుపెట్టె— కుంకుమలు పోసుకుందికి రెండు అరలు, తెరవగానే ఎదురుగ్గా అద్దం, చుట్టూ అద్భుతమైన డిజైన్‌తో అత్యంత ఆధునికంగా ఉంది.

తనక్కూడా అటువంటిపెట్టె కొనుక్కోవాలని అనిపించేది సౌభాగ్యమ్మకు. కాని రెండేళ్లక్రితం టీచరుగా రిటైరైన భర్త దీక్షితులు — ప్రస్తుతం రామ గుడిలో అర్చకత్వం వల్ల నెలకు తెచ్చుకుంటున్న వందరూపాయల ఆదాయం వలన తన కోరిక ఎలా తీర్చగలడని అనుకుని ఉదాసీనం వహించేది.

పోనీ పెద్దకొడుకు శేఖరానికి వ్రాస్తే !? పాపం వాడికి తనంటే ప్రేమే! మొన్న వేసంగి సెలవులకు శ్రీకాకుళం నుంచి వచ్చినప్పుడు కూడా ఒట్టి చేతులతో రాకుండా భర్తకు ఒక గ్లాస్కోపంచె, తనకు ఒక పట్టు చీరా పట్టు కొచ్చాడు.

ఉద్యోగం పెద్దదే కనుక వాడికి తన కోరిక తీర్చడం ఏపాటి? తన మాట కాదనడు.

సౌభాగ్యమ్మలో చెదురు మదురుగా ముసురు కుంటున్న ఆలోచనలు.

ఒకరోజున శేఖరానికి ఉత్తరం వ్రాసింది సౌభాగ్యమ్మ.

* * *

చిరంజీవి శేఖరానికి —

మీ అమ్మ దీవించి వ్రాయు ఉత్తరం. ఉభయకుశలోపరి. నీవు శ్రీకాకుళం వెళ్లిన తర్వాత ఉత్తరం వ్రాయలేదని నాన్న బాధ పడ్డారు. వాసంతి ఎలా ఉంది? ఆ రోజున ఇక్కడి నుంచి జ్వరంతో వెళ్లింది. పాపం!! అయినా నే నిక్కడ మీకే సౌకర్యాలు చేయలేక పోయాను. అదే నా బాధ. కృష్ణమోహన్,

డా॥ పి. వి. కె. రావ్, B. A.
వైద్యవిద్వాన్ వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.




వివాహము గాయిందా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్కలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్ : 700, 1010.


పవిత్ర రుద్రాక్ష
1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి సరలపట్టి పంప బడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.
Shree Jagdamba Bhawan
(A.M.) SONEPAT 131001



"కర్కశంగా, గరుకుగాఉండే పళ్ళపొడులు మీ పళ్ళకు, చిగుళ్ళకు హానికలిగించవచ్చు..."

కోల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి
పళ్ళను కాపాడుకోండి.






కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.
మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన, తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని, పిప్పరమెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.
TP.G.30TL.

## బొట్టు పెట్టె

సుశీల బాగున్నారా? చిట్టిగాడు సైకిల్ కొనమని అల్లరి చేస్తున్నాడా?

నేను ముఖ్యంగా ఈ ఉత్తరం దేనికి వ్రాస్తున్నానంటే — నా దొక చిన్న కోరిక. కొడుకువి కనుక నిన్ను చనువుగా అడిగే అధికారం నాకుంది. మీ నాన్నగారి పరిస్థితి నీకు తెలుసు! నాకు చాన్నాళ్ళ మంచి వెండి బొట్టుపెట్టె కొనుక్కోవాలని ఉంది. కనుక ఎలాగైనా నా కోరిక తీర్చు. అలా తీరుస్తా వనే నా నమ్మకం. వెంటనే ఏ విషయం వ్రాయు.

నీ ఉత్తరం కోసం ఎదురుచూసే
మీ అమ్మ సౌభాగ్యమ్మ

ఉత్తరం చదివిన శేఖరం ఒక్కసారి బరువుగా నిట్టూర్చాడు.

"ఏమిటండీ ఆ ఉత్తరం" వంటగది లోంచి వచ్చిన వాసంతి భర్త చేతిలోని ఉత్తరం గబుక్కున అందుకుని చదివింది.

"అయినా మీ అమ్మగారికిదేం కోరికండీ! బొట్టు పెట్టుకోడానికి ఏ పెట్టైతే నేమిటి? వెండి బొట్టుపెట్టెతో ఊళ్ళూరేగాలా? మనమే ఏదో కొంత ఎదిగామని ఈవిడగారి ఉసురు. చాదస్తం కొద్దీ యిటువంటివి కోరితే మనం బ్రతకాలా వద్దా!"

వాసంతి అత్తగార్ని ఎత్తి పొడిచింది.

తల్లిని అనరాని మాటలు అనడం శేఖరం సహించలేకపోయాడు. ఒకప్పుడు తన తండ్రి తనకీ బిక్ష పెట్టకపోతే యింకా ఆ నిరుద్యోగపు టూబిలోనే యిరుక్కుని ఉండేవాడు. అప్పట్లో తల్లి ఒత్తిడి వల్ల తన తండ్రి కోటపాలెం వెళ్ళి నాయుడిని బ్రతిమాలి ఉద్యోగం వేయించాడు.

అటువంటి మాతృమూర్తి కోరిన కోరిక చాలా చిన్నది. అది తీర్చటం తన కర్తవ్యం, నైతిక బాధ్యత.

శేఖరం కోపంగా చూడటంతో చురచురా చూస్తూ లోనికి నడిచింది వాసంతి.

శేఖరానికి తల్లి కోరికను ఎలాగైనా తీర్చాలనిపించింది. సాయంత్రం బజార్లో కెళ్ళి వెండి బొట్టుపెట్టె ఖరీదు ఎంతవుతుందో కనుక్కున్నాడు. ఐదు వందలవుతుందని చెప్పాడు కొట్టువాడు.

ఆ సమయంలో శేఖరం చేతిలో చిల్లిగవ్వ

లేకపోయింది. బ్యాంకు బ్యాలన్స్ చూస్తే ఇరవై రూపాయలున్నాయి. రెండు రోజుల క్రితమే వాసంతి తండ్రికి జబ్బు చేసిందని చూడ్డానికి వెళ్లినప్పుడు—అవసరానికి ఆదుకోక పోతే బాగుండదని తన దగ్గరున్న ఐదు వందలు యిచ్చాడు.

ఈ సమస్యనెలా పరిష్కరించాలో అర్థం కాలేదు శేఖరానికి. ఇంతలో మెదడులో సుగుణాకరం మెరిసాడు. ఔను వాడు తనకి ఐదు వందలు బాకీ. ఎలాగైనా వాడిని అడిగి తీసుకుని తల్లి కోరిక తీర్చాలి.

శేఖరం అదృష్టం కొద్దీ బజార్లోనే సుగుణాకరం కనిపించి — "ఏంవోయ్! ఇందాకా యింటికి వొస్తే ఎక్కడికో దయ చేసావని మీ శ్రీమతిగారు చెపితే నీకు యిమ్మని చెప్పి ఐదు వందలూ యిచ్చేసాను. ఏమిటి విశేషాలు?" అని చెప్పాడు.

శేఖరం మనస్సు గాలిలో దూది పింజలా తేలిపోసాగింది. భగవంతుడు కరుణించి తనకు తల్లికోర్కె తీర్చే భాగ్యం కలిగించాడు.

శేఖరం మరింక మాట్లాడే స్థితిలోలేడు. వెంటనే వస్తానని చెప్పి యింటికి దారి తీశాడు.

ఆ సమయంలో వాసంతి — ప్రక్కింటి ఆండాళ్లమ్మతో కబుర్లు చెబుతోంది.

"ఇంకొక్క గంట ఆలస్యమైందంటే నాకు నూట్ అయిన ఈ బూటాన్ చీర మిస్ అయిపోయేది వదినగారూ!" అంటోంది వాసంతి.

"నిజానికి ఈ చీరలో మీరు జయసుధలా ఉంటారంటే అతిశయోక్తి కాదు వాసంతి గారూ! ఉండండి పిండి రుబ్బాలింకా!"

శేఖరం రావటం గమనించి గబగబా వెళ్ళి పోయింది ఆండాళ్ళమ్మ.

శేఖరానికి వాసంతి చేసిన నిర్వాకం అర్థమైంది. తను తల్లికి ఎక్కడ డబ్బు పెట్టి బొట్టుపెట్టె కొనేస్తానోనని వెంటనే తన అనుమతైనా లేకుండా చీర కొనేసుకుంది.

అదే విషయాన్ని సూటిగా ప్రశ్నిస్తే వాసంతి ముఖం మాడ్చుకుంది.

"అయినా మీకు నా మీదెప్పుడు అభిమానం ఉందిలెండి. ఏనాడైనా పెళ్ళాం బాగు కోరారా? ఏమైనానా?? తల్లిగారికంటే నేను చులకనై పోయాను. అయినా ఈ మధ్యనష్టపు దానికా చీరలెందుకులెండి. నెల రోజులనుంచీ షాపువాడు మంచి చీరలున్నాయని కబురు పెడ్తూంటే యివాళ తీరికా, డబ్బూ కుదిరాయి కనుక వెళ్లి కొనుక్కున్నాను. అన్నీ మీ దృష్టిలో నేరమే!" అంది ఏడుపుముఖం పెట్టి.

ఆ మాటలు శేఖరంలో మరింత అగ్గి పుట్టించాయి. భార్యతో తగవు పడితే చుట్టు ప్రక్కల వాళ్ల దృష్టిలో చులకన అయి పోతామన్న యింగిత జ్ఞానంతో ఉదాసీనం వహించాడు.

వెంటనే వీధిలోకెళ్లి అప్పుకోసం ప్రయత్నించాడు. కానీ లాభం లేక పోయింది.

ఆ రాత్రి ఒక నిశ్చయానికొచ్చాడు. ఇంకొన్నాళ్లాగితే తనకి అరియర్స్ రెండు వేల దాకా అందుతాయి. అప్పుడు తప్పకుండా కొనవచ్చు.

మర్నాడు తల్లికి తన యిబ్బందుల్ని వ్రాస్తూ యింకొన్నాళ్లలో ఎలాగైనా సరే బొట్టుపెట్టె కొని తెస్తానని వ్రాశాడు.

* * *

పాల పొంగుమీద చన్నీటి చిలకరింపులా శేఖరం ఉత్తరం సౌభాగ్యమ్మను నిరాశ పరచింది.

వెంటనే తనకు డబ్బు పంపించడమో, లేక బొట్టుపెట్టె కొని తీసుకుని రావడమో జరుగుతుందని ఎన్నెన్నో ఊహించింది ఆమె. కాని కొడుకు జవాబుతో తలక్రిందులైంది.

అసలు తనలా ఊహించడమే తప్పేమో!?

'ఎంత చెట్టుకి అంత గాలి' అన్నట్టు శేఖరానికి జీతం ఎక్కువే అయినా వాడి సమస్యలు వాడికున్నాయి. ఆ పట్నంలో అద్దె కొంపలో ఏ అగచాట్లు పడుతున్నాడో ఏమో!! వాడికీ పిల్లలూ, పెళ్లాం ఉన్నారు. ఏనాడైనా పట్నంలో పట్టుమని పదిరోజులైనా తను లేదు. తనకెలా తెలుస్తాయి వాడి యిబ్బందులు??

సౌభాగ్యమ్మ ఆలోచనలలోంచి తేరుకుని గుడినుంచి వచ్చిన భర్తకు విషయం చెప్పింది.

"అయినా నీది పిచ్చి కోరికే! వాళ్లని అడగట మేమిటి? ఏదో ఒకటి వాడుతున్నావు కదా!" అన్నాడు దీక్షితులు.

పేలవంగా నవ్వింది సౌభాగ్యమ్మ.

ఔను తనది పిచ్చి కోరికే! కాని తన మనసు మారుమూలల్లోంచి అదే కోరిక. రాత్రి కలలో సైతం ధగధగాయమానంగా ప్రకాశిస్తూ తనకు అందని దూరంలో ఉండి ఊరిస్తూ ఒక బొట్టు పెట్టె కనిపిస్తోంది.

ఆ రాత్రి పిచ్చిపిచ్చి ఊహలతో మెల్లగా నిద్రలోకి జారుకుంది సౌభాగ్యమ్మ.

* * *


సౌభాగ్యమ్మలో అంకురించిన కోరిక మర్రి వూడలా బలంగా ఆమెలో నాటుకుపోయింది. శేఖరం తాత్కాలికంగా ఆమెను నిరాశపరచినా మరింత ఆశ అల్లుకుపోయింది ఆమెలో.

ఇంక మిగిలింది చిన్న కొడుకు సుధాకరం!

వాడు తన కోరిక తీర్చగలడేమో!

చిన్నప్పట్నించీ వాడ్ని గారాబంగా పెంచింది తను.

వాడు చదువుకునే రోజుల్లో నైతే చాటుగా శేఖరానికి తెలీకుండా పదో, పరకో చేతిలో పెట్టేది.



శు భా శీ స్సు లు



శు భా శీ స్సు లు


G. తనుజాకుమారి, M. జార్జి

మా కుమార్తె తనుజాకుమారి పుట్టినరోజు (23—7—82) శుభసమయమునకు
పెళ్ళిరోజు రెండవ సంవత్సరములో ప్రవేశించు దంపతులను చిరకాలము
సుఖసంతోషములతో జీవించగలరని దీవించుచున్నాము.

ఇట్లు, R. శంకర్‌రావు, R. సరోజారావు,
D/N. 4—26—13, జెడ్డి అంజయ్యస్ట్రీట్, ఐతానగర్, తెనాలి—2. (గుంటూరు జిల్లా)

అశేష ప్రజల
విశేష ఆదరాభిమానాలు పొంది
24 సం॥లు పూర్తిచేసుకొని
సిల్వర్ జూబ్లీకై పరుగులు తీస్తున్న
జెమిని పండ్లపొడి

వివిధ సైజులలో
లభించును




గట్టి చిగుళ్ళకు,
తెల్లని
మెరిసే పండ్లకు,
నోటి దుర్వాసన
పోగొట్టుటకు
సాటిలేని
మేటి పండ్లపొడి
'జెమిని'

భారత దేశంలో
ప్రప్రథమంగా
ప్రవేశపెట్టబడిన
నురుగవచ్చు పండ్లపొడి
'జెమిని' పెప్పరమెంట్
లవంగ మూసాల
అపూర్వ సమ్మేళనం.

తయారుచేయువారు Ph. OFF-209 RESI: 877
జెమిని కెమికల్ ప్రోడక్ట్స్
P.B.No.7, మచిలీపట్నం-521 001. (ఎ.పి.)

VIJAYA/MPM

# బొట్టుపెట్టె

చిన్నతనంలో తను చూపించిన ప్రేమ గుర్తుంచుకున్నట్లైతే సుధాకరం తన కోరిక తప్పకుండా తీరుస్తాడు.

ఆ రోజే సుధాకరానికి ఉత్తరం వ్రాసింది సౌభాగ్యమ్మ.

* * *

"అయినా మన పరిస్థితులు అమ్మకు తెలీవా ? అన్నయ్యదే వెయ్యిరూపాయల జీతం. దాని ముందు నాదేపాటి ? కటింగ్స్ అన్నీ పోను చేతి కందేది ఐదు వొందలే! నాకు మాత్రం ఎలా సాధ్యపడుతుంది? అయినా బొట్టుపెట్టె వెండిదే ఉండాలా ? యింకా నయం బంగారంది కొనమని వ్రాయలేదు !! ముసలితనం వస్తే చాదస్తం కూడా పుట్టుకొస్తుంది" అని తల్లి ఉత్తరాన్ని విసుగ్గా మడుస్తూ జేబులో పెట్టుకున్నాడు సుధాకరం.

"ఈ మాట ఎవరైనా వింటే నవ్విపోతారండీ! ఎవరిదండీ చాదస్తం ? పదిమాసాలు మోసి కని, ప్రేమతో పెంచి ఇంతవాణ్ని చేసిన కన్నతల్లి కోరిక తీర్చటం మీ కర్తవ్యం కాదా ? ఇంకా నయం 'నెల కింత పంపు'అని కరాఖండీగా వ్రాసే గయ్యాళి తల్లికి పుట్టలేదు మీరు !! మొన్న వేసంగి సెలవుల్లో అత్తగారు చూపించిన అభిమానం నిజంగా ఎప్పటికీ మరచిపోలేను. చచ్చిపోయిన నా కన్నతల్లిని మరపించింది" అంది రమణి భర్తను నిలదీస్తూ.


కాని సుధాకరానికి రమణి మాటలు రుచించలేదు. అసలు సుధాకరం పైసా పైసా వెనకేసుకునే మనిషి. తల్లైనా, తండ్రైనా ఒక్కటే !


"అంత బెంగ పెట్టుకోకపోతే. సమస్య తీరే ఉపాయం ఆలోచించండి. లేకపోతే బాగుండదు" అంది రమణి.

ఆ రోజంతా సుధాకరానికి మనసు మనసులో లేదు. తల్లి కోరిక తనపై పడుతున్న పెనుఘాతంలా అనిపించ సాగింది. ఆమె కోరిక తీర్చాలని అతనికి ఏ కోశానా లేదు.

తల్లి కోసం ఐదు వందలు ఖర్చుచేసే బదులు-బ్యాంకులో వేసుకుంటే మూడేళ్లకల్లా చాలా వడ్డీ వస్తుంది.

సుధాకరం ఆలోచనలన్నీ అలాగే పోగాయి.







## బొట్టు పెట్టె

మర్నాడు రమణితో చెప్పకుండా తల్లికి ఒక ఉత్తరం వ్రాసి పడేసాడు సుధాకరం.

* * *

ఉత్తరం చదివి బావురుమంది సౌభాగ్యమ్మ.

సుధాకరం అంత కటువుగా వ్రాస్తాడని కలలోకూడా ఊహించలేదామె. "ఏమండీ! చూడండీ వీడు ఎంతటి కృతఘ్నుడో! నేనీ వల్లెటూర్లో కూర్చుని తింటూ గొంతెమ్మ కోరికలు కోరుతున్నానట. తీర్చడానికి అక్కడెవరూ లేరని వ్రాసాడు. మీ రన్నట్లు నాది పిచ్చి కోరికేనండీ! ఇకపై ఎవ్వరినీ అడగనండీ! ప్రమాణ పూర్తిగా!" కళ్లొత్తుకుంటూ మనసులో రగుల్తున్న ఆవేదనతో అంది సౌభాగ్యమ్మ భర్త దీక్షితులుతో.

దీక్షితులు మనసు ఆర్ద్రతతో నిండి పోయింది. చినుకుల్లాంటి రెండు కన్నీటి బొట్లు కళ్ల నుంచి స్రవించాయి.

జాలి పడవలసిన కన్న కొడుకులు కటువుగా ప్రవర్తించడానికి కారణం తన అసమర్థత! బలహీనత.

భార్య కోరిక తీర్చలేని బ్రతుకు ఎందుకు?

ఒక్కసారి బ్రతుకు ఏహ్యమనిపించింది దీక్షితులుకి. తను భార్య కోరిన బొట్టుపెట్టె కొనిస్తే ఆమె కంట నీరు పెట్టేది కాదు.

దీక్షితులి మనసు నిండా భార్య కోరిక ఎలాగైనా తీర్చాలన్న కఠోర దీక్ష, ఆవేశం నిండిపోయినాయి.

* * *

తన కోరిక ఏ కొడుకూ తీర్చలేదన్న విషయం జ్ఞప్తికొచ్చినప్పుడల్లా కృంగిపోయేది సౌభాగ్యమ్మ. అప్పుడప్పుడు శేఖరం నుంచి ఉత్తరాలు వచ్చినా తన కోరికను కొన్నాళ్లలో తీరుస్తానని వాయిదా వేస్తూ వచ్చాడు.

కాల ప్రవాహంలో ఐదు నెలలు కరిగి పోయాయి.

దీక్షితులు రోజూ పన్నెండు గంటలకల్లా గుడి మూసి 'రామ తీర్థం' లో రామాయణ కాలక్షేపం చెప్పటానికి వెళ్తున్నట్లు సౌభాగ్యమ్మకు చెప్పి వెళ్లి ఏ సాయంత్రానికో వచ్చేవాడు.

అలా గడుస్తున్న రోజుల్లో ఒక రోజు—

సౌభాగ్యమ్మ భాగవతం చదువుకుంటోంది.

ఆటువంటి సమయంలో ఒకాయన గబగబా వచ్చి—"మీరేనా సౌభాగ్యమ్మ" అని అడిగాడు.

ఎందుకో అర్థం కాలేదు ఆమెకు. ఔనంది.

"అమ్మా! దీక్షితులుగారు మీకేం అవుతారు?" ప్రశ్నించాడు అతను.

"భర్త."

"అమ్మా! మీ భర్తగారు స్పృహతప్పి పడిపోయారు. ప్రస్తుతం మహారాజా ఆసుపత్రిలో ఉన్నారు. వెంటనే బయల్దేరండి" అంటూ గాబరాగా చెప్పి సౌభాగ్యమ్మను జట్కాలో తీసుకెళ్లాడు.

కళ్లవెంట జలపాతాల్లా కన్నీళ్లు కారుతూంటే— అనేకమైన ఆలోచనలతో— భారమైన గుండెతోను ఉగ్గబట్టుకుని— విజయనగరం చేరుకుంది సౌభాగ్యమ్మ.

* * *

బెడ్‌మీద కట్టెలా అచేతనంగా పడివున్న దీక్షితుల్ని చూసి బావురుమంది సౌభాగ్యమ్మ.

"ఏమండీ ఏమిటి జరిగింది? ఈయనకేం ప్రమాదం లేదుకదా!" వచ్చీ రాగానే ప్రశ్నలు కురిపిస్తూంటే, ప్రక్కనున్న ఒకవ్యక్తి యిలా చెప్పాడు—

"అమ్మా! ఈ బాబు మాతోటే పని చేస్తూ మూడు నెల్లయింది. నెల్లిమర్ల దగ్గర రాళ్లుకొట్టే పనమ్మా! గొప్పింటి వారిలా ఉన్నారని మీకెందుకని ప్రశ్నిస్తే తన భార్య కోరికను ఎలాగైనా తీర్చాలని— అది తీర్చడానికి అయిదు వందలు కావాలని— ఆ డబ్బు కూడేదాకా తాను శ్రమించక తప్పదని చెప్పారు. ఈ రోజు తను కొనవలసిన దానికి డబ్బు కూడిందని చెప్పి మాతోపాటే టౌన్లోకొచ్చి గంటస్థంభం దగ్గిరున్న నగలషాపులో ఈ పెట్టె కొని వస్తూ దారిలో పడిపోయారు. యింతలో మేం చూసి ఆసుపత్రిలో చేర్పించి— మీకు కబురు పంపాం."

ఆ వ్యక్తి తన దగ్గరుంచిన పెట్టె తీసి సౌభాగ్యమ్మ చేతుల్లో పెట్టాడు.

అది వెండి బొట్టుపెట్టె! తను ఇన్నాళ్ళుగా కోరుకుంటున్నది. తనిన్నాళ్లు కొడుకులను వేధించినది దీని కోసమే! తన కోరిక తన దైవాన్ని సమస్యల సుడిగుండంలో తోస్తుందని ఊహించలేదు. బొట్టుపెట్టె భయంకరమైన సర్పంలా కనిపిస్తోంది ఆమెకు.

ఇంతలో డాక్టరు వచ్చి— "అమ్మా! ఈయన శక్తికి మించిన పని చేయడం మూలంగా మెదడులోని నరాలు దెబ్బతిన్నాయి. నాకు సాధ్యమైనంతవరకూ ప్రయత్నించాను. కాని యింక లాభం లేదు. మీరు ఎవరెవరికి టెలిగ్రాంలు యిచ్చుకోవాలో యివ్వండి. లేదా నాకు అడ్రసులు చెపితే నేనే యిస్తాను" చెప్పాడు.

ఫౌంటెన్లోంచి ఒక్కసారి నీళ్లు చిమ్మినట్టు కనుల్లోంచి నీరుబికింది. హృదయం నిండా వరదలా ఆవేదన. చురకత్తిలాంటి దుఃఖం గుండెను ముక్కలు ముక్కలు చేస్తోంది.

## మరో టెస్ట్‌ట్యూబ్ బేబీ !

పశ్చిమ జర్మనీలో మొట్టమొదటి టెస్ట్‌ట్యూబ్ బేబీ ఏప్రిల్ 16న జన్మించింది. ఆసుపత్రి అధికారులు వెంటనే ఈ విషయాన్ని బయటకు రానివ్వలేదు. ఇటీవలే ఆసుపత్రి డైరక్టరు ప్రొఫెసరు కార్ల్ గూంతర్ ఓబర్ ప్రాతికేయుల సమావేశంలో దీనిని వెల్లడించారు. ఈ బేబీ పుట్టినపుడు 4.15 కిలోల బరువున్నది. బిడ్డ బరువు ఎక్కువగా వుండటంతో ప్రమాదమేమీ జరుగకుండా వుండాలనే ఉద్దేశ్యంతో సిజేరియన్ చేశారు. ఈ బేబీకి ఆలివర్ అని నామకరణం చేశారు.

చేతిలో బొట్టుపెట్టె విహ్వలంగా నవ్వుతున్నట్టనిపించింది. తన కోరిక తన పాలిట శాపంలా పరిణమించింది.

అంత ఏడుపులోనూ వణుకుతున్న కంఠంతో ఎగపట్టి కొడుకుల అడ్రసులు చెప్పి, డబ్బు యిచ్చింది.

భర్తను హాస్పిటల్లో ఉంచటం మంచిది కాదని— ఏ క్షణాన ప్రాణం పోతుందో చెప్పలేమని డాక్టర్ అనడంతో— సౌభాగ్యమ్మ టాక్సీలో దీక్షితుల్ని తీసుకుపోయింది.

టెలిగ్రాఫ్ వాళ్లకు భగవంతుడు ఏం చురుకు పుట్టించాడో కాని అనుకున్నకన్నా ముందే టెలిగ్రాంలు అందడంతో శేఖరం, సుధాకరం పెళ్లాం పిల్లల్తో పరుగున వచ్చారు.

అప్పటికే దీక్షితులి ప్రాణాలు అనంత దూరం సాగిపోయాయి. ఇల్లంతా విషాద నాదాలతో ప్రతిధ్వనించింది. కన్నీటి కడలి ప్రవహించింది.

భర్త శవం ప్రక్కన కూర్చుని ఉన్న సౌభాగ్యమ్మ కొడుకుల్ని చూసి ఆవేదనతో— "ఒరే! ఎందుకురా ఇంక ఆ ఏడుపులు. ఒకప్పుడు నేను కోరిన కోరిక మీరు తీర్చి ఉంటే ఈనాడు మనింటి దీపం ఆరిపోయి వుండేది కాదురా! ఒరే మీ నాన్న దేముడ్రా! నాకు తెలీకుండా రెక్కలుముక్కలు చేసుకుని ఒక్కో రక్తం ముక్కతో ఒక్కో పైసా కూడపెట్టి నా కోరిక తీర్చి తను బలైపోయాడ్రా! ఇన్నాళ్లు ఏ బొట్టు పెట్టెతే నేను కోరుకున్నానో అది అడుగుపెట్టి నాబొట్టు చెరిపేసిందిరా! ఒకప్పుడైతే వెండి బొట్టుపెట్టె తెరిచి ఆనందంతో నుదుట కుంకుమ దిద్దుకునేదాన్ని. కాని ఆ అర్హత నాకింక లేదు. నా కోరిక నన్ను కాలనాగులా వెంబడించి కాటేసింది. అయినా తప్పంతా నాది. అందుకే భగవంతుడు నా కీ శిక్ష విధించాడు. నాకంతే కావాలిరా... అంతే కావాలి." పిచ్చిగా అరుస్తూ తల బాదుకుంది సౌభాగ్యమ్మ.

తల బాదుకుంటున్న తల్లిని ఊరడించి— "అమ్మా! మేం నీ పట్ల ఎంత క్రూరంగా ప్రవర్తించామో అర్థమైందమ్మా! మేం ఏ కోరికను తీర్చకుండా స్వార్థం చూసుకున్నామమ్మా! ఈ అపరాధం క్షమింపరానిదే అయినా మమ్మల్ని క్షమించమ్మా! అంతవరకూ మాకు శాంతి ఉండదమ్మా!" అంటూ చిన్న పిల్లల్లా కాళ్లపై పడి ఏడవసాగారు శేఖరం, సుధాకరం.

సౌభాగ్యమ్మ — "అంతా నా తల రాతరా! మీరు చేసేదేముంది ?" అంటూ కొడుకులను చెరొక వైపుకు తీసుకుంది.

వాసంతి, రమణి ఆ దృశ్యం చూస్తూ కంట తడి పెట్టకుండా వుండలేకపోయారు.